# శభాష్ పోలీస్




### 24 గంటల్లో చోరీ కేసు చేదించిన ఇల్లందు పోలీస్

### 19.9 తులాల బంగారం, 20తులాల వెండి రికవరీ

### పోలీసులకు రివార్డు అందజేసిన ఇల్లెందు డిఎస్పి చంద్ర భాను




(ఇల్లందు అర్బన్ ఎన్ 45న్యూస్, దొడ్డ రాజు) గత రెండు రోజుల క్రితం ఇల్లందు పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలో ఓ ఇంట్లో 19.9 తులాల బంగారం చోరీకి గురైంది.. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇల్లందు ఎస్ హెచ్ ఓ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో ముమ్మురంగా గాలింపు చేపట్టారు. సోమవారం ఉదయం పట్టణంలోని బుగ్గ వాగు వద్ద వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో హైదరాబాద్ ఉప్పల్ కు చెందిన కోరి రాహుల్ (23) అనే వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండగా గమనించిన పోలీసులు పట్టుకొని విచారిస్తున్న క్రమంలో పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా బ్యాగులో 19.9 తులాల బంగారం, 20 తులాల వెండి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించి పూర్తిస్థాయిలో విచారించగా 11 వ తారీకు అర్ధరాత్రి కొత్త బస్టాండ్ సమీపంలోని ఓ ఇంట్లో చోరీ చేసినట్లుగా నిందితుడు ఒప్పుకున్నట్లు ఇల్లెందు డిఎస్పి చంద్రబాను తెలిపారు. నిందితుడు పై ఇప్పటికే ఆరు కేసులు ఉన్నాయని పలుమార్లు జైలు శిక్ష సైతం అనుభవించాడని తెలిపారు. ఏది ఏమైనా 24 గంటల్లో భారీ చోరీ ని ఛేదించిన ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ ను, ఎస్ఐలు నాగుల్ మీరా సూర్యం, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారని డిఎస్పి తెలిపారు.

## -కేసును చేదించిన సిబ్బందికి రివార్డ్:


19.9 తూలాల బంగారం చోరీ విషయంలో సమయస్ఫూర్తితో చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న నాగులమీరా ఎస్ ఐ, కానిస్టేబుల్ నాగరాజు, సూర్యం పోలీసులకు రూ. 1000 రివార్డును ఇల్లందు డిఎస్పి చంద్ర భాను అందజేశారు.

# ఇల్లందు నూతన ఎస్సైగా ఎస్ కె హసీనా



ఇల్లందు (అర్బన్ ఎన్ 45 న్యూస్ దొడ్డ రాజు,) ఇల్లందు 1 నూతన ఎస్ఐ ఎస్కె హసీనా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. ఎస్ఐ నాగుల్ మీరా బదిలీ కావడం తో ఆయన స్థానంలో హసీనా వచ్చారు .అనంతరం ఇల్లందు డి.ఎస్.పి చంద్ర భాను, సిఐ బత్తుల సత్యనారాయణ లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



ఇల్లందుఎన్ 45 న్యూస్ – ఇల్లందు జె కె కాలనీ లోని శ్రీ హరి హర క్షేత్రం లో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అంగరంగ వైభవంగా భజన బృందంతో పడిపూజ మహోత్సవం జరిగింది . అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ గందె సదానందం మాట్లాడుతూ పడిపూజ మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు .అలాగే ఆలయ అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని భక్తులను కొనియాడారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.వ ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ ప్రతి గురువారం సాయంత్రం ఆంజనేయ స్వామి గుడి దగ్గర హనుమాన్ చాలీసా ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె సదానందం ఆలయ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



# సింగరేణి ఇల్లందు ఏరియా లో డా.బి.ఆర్ .అంబేద్కర్ జయంతి వేడుకలు



ఇల్లందుఎన్ 45 న్యూస్ – సింగరేణి ఇల్లందు ఏరియాలోని జెకె. సి. హెచ్ పి లలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలలో పిఓ జెకె ఓ సీ కృష్ణమోహన్ యస్ ఇ ) హెచ్ పి. క్రిస్టఫర్ పాల్గొన్నారు మొదటగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదిన పురస్కరించుకొని కేక్ ని కట్ చేసి, అనంతరం స్వీట్ ప్యాకెట్స్ పంచారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనం లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడని, అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టారని, ఆయన దళితులపై అంటారానిత్తనాన్ని, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి మరియు రాజ్యంగ శిల్పి అని,వారు కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ(డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించరని, వారు న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని, ఆయన మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశరని, తరువాత భారత దేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ




రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని తెలిపారు. అనంతరం డా.బి.ఆర్. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ శివప్రసాద్, ప్రాజెక్టు ఇంజనీర్ ఆనంద్, గుర్తింపు సంఘం నుంచి ఎం శ్రీనివాస్ రెడ్డి , ప్రాతినిధ్య సంఘం నుంచి ఆర్. బాబురావు,యస్ సి లైసెన్ ఆఫీసర్ కె. శ్రీనివాస్, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వి కిషన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొనారు